క్లుప్తంగా

నేడు గొల్ల, కురుమల ఆత్మీయ సమ్మేళనం

రాయికోడ్(అందోల్): మండలంలోని నాగ్వార్ గ్రామ శివారులో శుక్రవారం నియోజకవర్గ గొల్ల, కురుమల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వరము రైతు సంఘం ఉపాధ్యక్షుడు తుకారం, గొల్ల, కురుమల సంఘం మండల నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు ప్రారంభమయ్యే ఆత్మీయ సమ్మేళనానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన నేతలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రాష్ట్ర కాపు సంఘం నాయకులు అరవ రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం పలువురు మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో కాపు సంఘం భవనానికి స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి ప్రత్యేక నిధులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అందులో భాగంగా కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపినట్టు చెప్పారు.

బూత్‌స్థాయి కమిటీలకు శిక్షణ



మాట్లాడుతున్న ఉజ్వల్‌రెడ్డి

జహీరాబాద్: కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారం కోసం బూత్ స్థాయి ఎన్నికల కమిటీ సభ్యులకు జహీరాబాద్‌లో గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించడం, కాంగ్రెస్ మెనిఫెస్టో ప్రతి ఇంటికి చేర్చడం, అధికారంలోకి వచ్చాక చేపట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దామోదర రాజనర్సింహ

రాయికోడ్(అందోల్): మండలంలోని దౌల్తాబాద్, సిరూర్ గ్రామాలకు చెందిన 11 మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ యూత్ ప్రసిడెంట్ బాసిత్‌పటేల్, అభిప్రాయపడ్డారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతునన భారీ చేరికలే నిదర్శనమన్నారు.

రూ.2లక్షల నగదు సీజ్

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హుస్సెల్లి అంతరాష్ట్ర చెక్ పోస్టు వద్ద ఏలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.2లక్షలు నగదును సీజ్ చేశారు. హద్నూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సరిహద్దు చెక్ పోస్టు వద్ద గురువారం కర్నాటక రాష్ట్రం నుంచి వస్తున్న కారును తనిఖీ చేయగా అందులో రూ.2లక్షల నగదు లభించింది. పట్టుబడిన నగదుకు సంబంధించిన తగిన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం స్వాధీనం

జహీరాబాద్: నియోజకవర్గంలో నెల రోజుల్లో నిర్వహించిన దాడుల్లో రూ.28.31లక్షల అక్రమ మద్యం సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలను గురువారం విలేకరులకు వెల్లడించారు. కర్ణాటక-తెలంగాణ సరిహద్దుల్లో నిర్వహించిన దాడుల్లో 332 లీటర్ల అక్రమ మద్యం, 20లీటర్ల బీరు, 16578 లీటర్ల కల్లు, నాటు సారాయికి ఉపయోగించే బెల్లం పాకం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. 135 మంది పాత నేరస్తులను తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి ఉర్సు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణ శివారులోని ఇర్ఫాని దర్గాలో 21వ ఉర్సు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు దర్గా నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహించే ఉత్సవాలకు వివిధ జిల్లాలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొంటారన్నారు.

శివాలయంలో ఆరుద్ర పూజలు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని కేతకి సంగమేశ్వర ఆలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదవితరణ చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఓటు ప్రజాస్వామ్యానికి పునాది



ర్యాలీ నిర్వహిస్తున్న రిటర్నింగ్ అధికారి దేవుజా, అధికారులు



జెండా ఊపి బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ నాగరాజు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి దేవుజా
- ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ

పటాన్‌చెరు టౌన్: ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి దేవుజా అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మహిళా సంఘాలు, వికలాంగులు, ట్రాంజెండర్స్‌తో కలిసి ఎస్‌వీఈఈపీ (సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రాల్ పార్టిసిపేషన్) అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటుహక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, స్వీప్ నోడల్ ఆఫీసర్, అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మీడియా నోడల్ ఆఫీసర్, ఎంపీడీవో బన్సిలాల్ పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

జోగిపేట(అందోల్): అర్హులైనవారందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పాండు, నోడల్ అధికారి, డీఎస్పీ బాలాజీ సూచించారు. ఓటుహక్కుపై అవగాహనను కల్పిస్తూ సీఐ నాగరాజు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. జోగిపేట క్లాక్ టవర్ నుంచి ఆర్‌డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంటోనీ, సీఐ నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ మధుకర్‌రెడ్డి, ఎంఈవో కృష్ణ, ఎస్‌ఐ అరుణ్‌కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

నర్సాపూర్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ వెంకట్‌రాంరెడ్డి

హత్నూర (సంగారెడ్డి): తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని నర్సాపూర్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి అన్నారు. హత్నూర మండలంలోని పన్యాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ 9 ఏళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు నర్సింలు, కల్లూరు హరికష్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీ చైర్మన్ దుర్గారెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో..

పటాన్‌చెరు: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మెథడిస్ట్ చర్చి సభ్యులు గురువారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. తెలంగాణ బంగారు భవిష్యత్తు కోసం బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మెథడిస్ట్ చర్చి సభ్యులు ఇసాక్, మురళి, కిరణ్, ప్రసాద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోండి

సంగారెడ్డిటౌన్: ప్రజలు ఈ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు తావు ఇవ్వకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలని రిటైర్డ్ డీజీపీ వీకే సింగ్ పిలుపునిచ్చారు. గురువారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో కుల పిచ్చి పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిస్వార్థపరులు రాజకీయాల్లోకి వస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. సమాజ శ్రేయస్సుకు తెలంగాణ సిటిజన్ ఫోరం అనే సామాజిక సంస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. పోలీసు వ్యవస్థలో జరిగే అవినీతిపై ఒక పుస్తకాన్ని విడుదల చేశానని చెప్పారు. కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి రిమాండ్

పటాన్‌చెరు టౌన్: మైనర్ బాలికను తీసుకెళ్లిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించిన ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు పట్టణానికి చెందిన బాలికను కిరణ్ అనే వ్యక్తి ఈ నెల 11న ఎవరికీ చెప్పకుండా తీసుకెళ్లాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు కిరణ్‌ను గురువారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఎంపీపై దాడి అప్రజాస్వామికం

జిన్నారం(పటాన్‌చెరు): ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై ఎంపీపై దాడి చేయడం అప్రజాస్వామికం అని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ యువజన సంఘాల నాయకులు గురువారం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గీతం వర్సిటీ విద్యార్థుల ప్రతిభ

పటాన్‌చెరు టౌన్: గీతం విశ్వవిద్యాలయం విద్యార్థులు క్రీడాపోటీల్లో ప్రతిభ చాటారు. కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్‌లోని బీఏ విద్యార్థిని అనఘాపాయ్ ప్రతిష్టాత్మక ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్-2023 మహిళల డబుల్స్ విభాగంలో మూడో స్థానాన్ని సాధించింది. హైదరాబాద్‌లోని ఎంజీఐటీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల క్రీడాపోటీల్లో గీతం హైదరాబాద్ క్రికెట్ జట్టు సీఎంఆర్‌ఐటీ జట్టుపై ఘన విజయం సాధించింది. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా గీతం విద్యార్థులు తమ అంకితభావం, ప్రతిభను చాటుకున్నారు. విజేతలుగా నిలిచిన అనఘాపాయ్‌కు, గీతం హైదరాబాద్ క్రికెట్ బృందానికి గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, వివిధ పాఠశాలల అధినేతలు, విభాగాధిపతులు, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



క్రికెట్‌లో విజేతగా నిలిచిన గీతం విద్యార్థుల జట్టు

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు



సదాశివపేట: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్, నాయకులు



జిన్నారం: ప్రచారంలో పాల్గొన్న నాయకులు, తదితరులు



జహీరాబాద్: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, నాయకులు

- బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- ఇంటింటా ప్రచారం ముమ్మరం

సదాశివపేట(సంగారెడ్డి): ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట పట్టణంలోని 8, 11 వార్డుల్లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గమే తన కుటుంబమని, తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఐదేళ్లు కనిపించకుండా పోయి ఎన్నికల సమయంలో వచ్చి చెబుతున్న మాయమాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరి రమేష్, కౌన్సిలర్లు మహేశ్వరి, విశ్వనాథం, శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ నక్కలక్ష్మి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చీలమల్లన్న, మాజీ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి వీరేశం, చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిన్నారం మండలంలో..

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని శివానగర్, గడ్డపోతారం గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు గురువారం ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సతీమణి యాదమ్మ, నాయకులు విక్రంరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ ప్రకాశ్‌చారి ఇంటింటికి వెళ్లి మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గుమ్మడిదలలో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సిరూర్‌లో...

రాయికోడ్(అందోల్): మండలంలోని సిరూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ శ్రేణులు గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి నాజీంపటేల్ మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఏఎంసీ డైరెక్టర్ అశోక్, అంజన్న, మారుతి, మోహన్, నగేష్, నర్సింలు, శివ, లక్ష్మణ్, జర్నప్ప తదితరులు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధి చేస్తా

వట్‌పల్లి(అందోల్): తనను మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. మండల పరిధిలోని గొర్రెకల్, వట్‌పల్లి, దేవునూర్, గట్‌పల్లి తదితర గ్రామాల్లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీల మాటలను నమ్మొద్దని సూచించారు.

పడమటి అనంత్‌రెడ్డి సమక్షంలో..

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని మారెపల్లికి చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పడమటి అనంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్‌గౌడ్, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వార్డుల్లో ఎమ్మెల్యే ప్రచారం

జహీరాబాద్: మున్సిపల్ పరిధిలోని 8, 9, 10, 11వ వార్డుల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్, ఐడీసీ చైర్మన్ తన్వీర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అన్నివర్గాలకు న్యాయం జరిగిందన్నారు. మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్, నాయకులు పెంటారెడ్డి, గుండప్ప, మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింహులు, షిలా రమేష్, చందు, తంజీం, నామ రవికిరణ్, రాములు నేత, మోతిరాం, బండిమోహన్, జహంగీర్, అబ్దుల్లా, అరుణ్, నారాయణరెడ్డి, మాణిక్యమ్మ, యూనూస్, మొహియొద్దీన్, వెంకటేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీజేపీలకు ఓటేస్తే మళ్లీ కష్టాలే..

సదాశివపేట(సంగారెడ్డి): కాంగ్రెస్ బీజేపీలకు ఓటేస్తే మళ్లీ కష్టాలే మిగులుతాయని బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. నియోజకవర్గ నాయకులు శివరాజ్‌పాటిల్ ఆధ్వర్యంలో మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి, ఉపసర్పంచ్ సుభాష్, వార్డుమెంబర్లు, షఫీ, ఖలీల్, మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఉపసర్పంచ్ జానీ, ఎస్ఎంఎస్ చైర్మన్ ఇందూరి శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు



ఆర్వో వెంకటేశ్‌కు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నారాయణఖేడ్: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్‌లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి సంబంధించి బీఆర్‌ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి, సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్ చిత్రాలతో కూడిన ఫ్లెక్సీ, బ్యానర్‌ను ఏర్పాటు చేశారని కాంగ్రెస్ నాయకులు ఆర్వో వెంకటేష్‌కు ఫిర్యాదు చేశారు. ఖేడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, పలు పంచాయతీల సర్పంచ్‌లు, నాయకులు బ్రహ్మనందరెడ్డి, శేరి రాజు, సంజీవ్‌పటేల్, వెంకట్‌నాయక్, కృష్ణ, అర్జున్, యాదయ్య, అంజయ్య, సంజీవరెడ్డి, శ్రీనివాస్, బాబు తదితరులు రిటర్నింగ్ కార్యాలయంలో ఆర్‌వోకు ఆధారాలకు సంబంధించిన ఫొటోలను అందజేశారు. ఈ అంశంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికే మా మద్దతు


సోమవంశ క్షత్రియుల ప్రకటన

పటాన్‌చెరు: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి విజయానికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు సోమవంశ క్షత్రియులు ప్రకటించారు. పటాన్‌చెరు పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన సోమవంశ క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, సీనియర్ నాయకులు నగేష్, గడ్డపోతారం ఎంపీటీసీ జానాబాయి, మంగంపేట సర్పంచ్ ప్రశాంతినరేందర్, సంఘం అధ్యక్షుడు బాలేరావు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జైత్వల కృష్ణ, రూపేరావు సురేందర్, సారా శేఖర్, ఉన్నాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

నియోజకవర్గమే నా కుటుంబం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్

- కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

కోహీర్(జహీరాబాద్): నియోజకవర్గమే నా కుటుంబంగా భావిస్తూ అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ కోహీర్ పట్టణ వీధుల్లో భారీ ర్యాలీతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ముద్దుబిడ్డగా సేవచేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో నెల కొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఎంపీపీ మాధవి, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాచయ్య, ఉపాధ్యక్షుడు షాకిర్‌అలీ, మాజీ అధ్యక్షుడు శౌకత్‌అలీ, జెడ్పీటీసీ రాందాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, ఎంపీటీసీలు జ్ఞానరత్నం, అనిల్, సింగిల్ విండో చైర్మన్ రియాజ్, నాయకులు శంషీర్‌అలీ, అర్షద్, మోహిసిన్, ఆదివయ్య పాల్గొన్నారు.

జహీరాబాద్: జహీరాబాద్‌కు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 40 మందికి పైగా యువకులు కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ సమక్షంలో పార్టీలో చేరారని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గద్దె దించుదాం

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు జయారెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గద్దె దించుదామని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు జయారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతూ ప్రజాదీవెనయాత్ర నిర్వహించారు. యాత్రలో భాగంగా గురువారం అనంతసాగర్, అనంతసాగర్ తండా, సైదాపూర్, మారేపల్లి, రాంపూర్ తండా, మాచేపల్లి, సీతారాం కుంట, గోటీలగుట్ట గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో అవినీతి పెరిగిపోయిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభు, ఎంపీపీ మనోజ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కృపాకుమార్, వెంకటేశం పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

పటాన్‌చెరు టౌన్: అమీన్‌పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేటలో టీ- స్టాల్‌లో రాజు అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం తెలుసుకున్న ఎస్‌ఐ రమణ, సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.7029 విలువ చేసే మద్యంను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


వాహనం బోల్తా

డ్రైవర్ మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు

వట్‌పల్లి (అందోల్): తుఫాన్ వాహనం బోల్తా కొట్టి ఒకరు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని తాలెల్మ గ్రామ శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మునిపల్లి మండలంలోని గార్లపల్లి గ్రామానికి చెందిన రాజు(25) తుఫాన్ వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం జోగిపేటలో జరిగిన కాంగ్రెస్ యువగర్జనకు రాయికోడ్ మండలంలోని సంగాపూర్ గ్రామానికి చెందిన నాయకులతో కలిసి జోగిపేటకు వచ్చాడు. సభ ముగించుకుని తిరుగు ప్రయాణంలో తాలెల్మ గట్టు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు వాహనం బొల్తా కొట్టింది. దీంతో రాజు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలకు గురైన ఏడుగురిని జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

జీవ శిలీంద్ర నాశక ఉత్పాదకాలపై అవగాహన

జహీరాబాద్: మండలంలోని చిన్న హైదరాబాద్ గ్రామంలో జీవ శిలీంద్ర నాశక ఉత్పాదకాల తయారీ, వాటిని వాడే విధానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం సదాశివపేట వ్యవసాయ అధికారి ప్రేమలత రైతులకు, కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన కళాశాల విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఇలాంటి ఉత్పత్తులతో కంది, అల్లం, శనగ తదితర పంటల్లో ఎండు తెగులు నివారణకు ఉపయోగపడతాయని డెమో ద్వారా వివరించారు. ఏఈఓ ప్రదీప్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు